

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

కందుకూరు ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి బాధలను పంచుకున్నాను. ఆ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా.



వాతావరణం
31° ▾24°-32° గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
శని 31° | ఆది 32° | సోమ 30°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# తోకలు కత్తిరిస్తా

## రాజకీయ రౌడీలకు చంద్రబాబు హెచ్చరిక

ప్రజలను వేధింపులకు గురిచేసే రాజకీయ రౌడీల తోకలు కత్తిరిస్తాను. మీ నాయకుడు కూడా మిమ్మల్ని కాపాడలేడు అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హెచ్చరించారు. ముఠాలను అణచివేసి, తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడిన టిడిపికి రౌడీయిజాన్ని అణచివేయటం లెక్క కాదని అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి కావలిలో కిక్కిరిసిన జనసందోహాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కావలిలో జనప్రభంజనం కానవచ్చింది. చంద్రబాబు ప్రసంగం యావత్తూ అధికార పార్టీ అరాచకాలు

> కందుకూరు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర మనస్తాపం చెందారు. మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. మోడీ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ ముఖ్యమంత్రికి సంతాపం తెలిపే సంస్కారం కూడా లేదు.
> – చంద్రబాబు నాయుడు

చేస్తున్నదంటూ నిప్పులు చెరిగారు. ప్రజలు చైతన్యవంతులు అయితే పరదాలు పట్టుకునే వారుండరు. రౌడీ అనుకున్న వారెవరూ కాపాడలేడని, ఇవే రోడ్లపై తిరగాల్సి వస్తుందన్న విషయం గుర్తుకు పెట్టుకోవాలని వైసీపీ నాయకులను హెచ్చరించారు. రాష్ట్ర భవిష్యత్ కాపాడే వరకూ ప్రతిఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టిడిపి ఎప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాల పార్టీయేనని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ హయాంలో సంక్షేమానికి పునాది పడిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర అంధకారంలో మగ్గిపోతున్నదన్నారు. గతంలో తనతో సహా 18 మంది సిఎంలు రూ.3.68లక్షల కోట్లు అప్పు చేస్తే, ప్రస్తుత సిఎం ఒక్కరే దాదాపు రూ.10లక్షల కోట్లు చేశారని విమర్శించారు. బిసిలకు ఒక్కరూపాయి రుణం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎస్సీలకు సంబంధించిన 28 పథకాలను రద్దు చేసి ఆ వర్గాలను దారుణంగా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో ఉత్తుత్తి బటన్ నొక్కుతూ ప్రజల సంపదను దోచుకుంటూ వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకుంటున్నారు అని చంద్రబాబు విమర్శించారు. దేశంలో సీఎంలందరి ఆదాయం రూ.315 కోట్లు వుంటే జగన్ ఒక్కరిదే రూ.375 కోట్లు ఉన్నట్టు సర్వేలో వెల్లడైందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగావకాశాల కల్పనపై దృష్టి సారిస్తానని చెప్పారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

సిఎం ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రయోజనాల కోసమని భావిస్తున్నారా?



| లేదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 91% | 4% | 5% |

రేపటి ప్రశ్న : కందుకూరు దుర్ఘటనలో పోలీస్‌ల వైఫల్యం ఉందని భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




అయినా సరే, మీకెందుకింత ఆదుర్దా, ఆందోళన, అశాంతి జగన్‌గారూ!?

# అవాకులు, చవాకులు పేలితే సహించం

తనకు ఇతరుల సానుభూతి అక్కర్లేదని, ఇరుకు రోడ్లపై మీటింగ్ పెట్టాల్సిన అవసరం అంతకంటే లేదని టిడిపి అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరులో దుర్ఘటనపై అధికారపక్షం వైసిపి నాయకులు అవాకులు చవాకులు పేలడాన్ని ఆయన గర్హించారు. కందుకూరు హాస్పిటల్ జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సభలు జరగడం కొత్తమీ కాదని అని అన్నారు. తన సభలకు పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నారన్న అక్కసుతో అధికారం పక్షం నేతలు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏ పార్టీ నాయకులు వచ్చినా వారి భద్రత చూడవలసింది పోలీసులు లేనని, కందుకూరు దుర్ఘటనకు ఒకరిని నిందించటం కంటే పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే బాగుండేదని పేర్కొన్నారు.

సంపాదకీయం పేజీ 8



హ్యాట్సాఫ్! మోడీ సార్

ప్రజావాణి పేజీ 9



సిఎం స్పందించినా, సిఎం మనసు చలించలేదు: అనిత

చైతన్యరథం పేజీ 14



ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో సాయం: కోమటి

ప్రత్యేకం పేజీ 15,16,17



పార్టీ వెన్నంటే ఉంటుంది

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



వృద్ధాప్య, వితంతు పింఛన్ మీద ఆధారపడి జీవిస్తున్న వారికి షరతులు విధిస్తూ పింఛన్ల నిలిపివేస్తామంటూ నోటీసులు ఇవ్వడం దారుణం. జగన్ మొండి వైఖరి మార్చుకోవాలి.

– బెందాళం అశోక్, ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం

స్పందించండి

పిలుపు

## ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలి

కోటబొమ్మాళి మండలం, రామేశ్వరంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి నాయకులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరావు, తర్ర రామకృష్ణ, శైలజ పాల్గొన్నారు.

ఇదేం న్యాయం

## నిరుపేదల సామాజిక పింఛన్ల తొలగింపు తగదు

పేదల సామాజిక పింఛన్లు తొలగించడం తగదని, నెల్లిమర్ల నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బయిరెడ్డి లీలావతి అన్నారు. తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని కమిషనర్ పి బాలాజీ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. నగరపంచాయతీ పరిధిలో సుమారు 400 మందికి పింఛన్లు నిలుపదల చేస్తామని నోటీసులు ఇచ్చారని చెప్పారు. చిన్న చిన్న కారణాలతో పింఛన్లు తొలగించడం తగదన్నారు.

పెద్ద మనసు

## తొక్కిసలాట మృతులకు బొబ్బిలి రాజుల సాయం

నెల్లూరు జిల్లాలోని కందుకూరులో చంద్రబాబు బుధవారం సాయంత్రం నిర్వహించిన సభలో అపశృతి చోటుచేసుకుంది. ఈవిషయాన్ని తెలుసుకున్న బొబ్బిలి రాజులు మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు, ఆయన సోదరుడు బేబినాయన మృతుల కుటుంబాలకు తమవంతు సాయంగా ఒకొక్క మృతుని కుటుంబానికి రూ.50వేలు చొప్పున 7 కుటుంబాలకు రూ3.5లక్షలు ప్రకటించారు.



# రాష్ట్రాభివృద్ధిని పదేళ్లు వెనక్కు నెట్టిన వైసిపి

-వైసిపి మూడున్నరేళ్ల పాలన అవినీతిమయం

-మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి

వైసీపీ మూడున్నరేళ్లపాలన అంతా అవినీతిమయంగా మారిందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. పరవాడ మండలంలోని పి. భోనంగిలో బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ రాయవరపు దేముడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గ్రామంలో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైసిపి పాలనలో అన్నిరంగాలు కుదేలయ్యాయన్నారు. రాష్ట్రాభివృద్ధిని వైసీపీ పదేళ్లు వెనక్కు నెట్టేసిందని తెలిపారు. కొత్త పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు వెళ్లగొట్టడంతో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అనేది కనిపించలేదన్నారు. ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. చివరకు స్థానిక పరిశ్రమల్లోని కాంట్రాక్టు ఉద్యోగాలను సైతం అమ్ముకునే స్థాయికి వైసిపి పాలకులు దిగజారారని ఆరోపించారు. ఇటువంటి దుర్మార్గపు వైసిపి పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని బండారు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ విధి, విధానాలవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండల పరిధి రాయగుడ్డివలస పంచాయతీ సరాయవలస, భీమందొరవలస, పనుకువలస, తాడూరు పంచాయతీ శివలింగపురం, రెట్టపాడు, పూడి, కేరంగి పంచాయతీ నందేడువలస, పనుకువలస, కోదువలస, గిరిజన గ్రామాలలో జగన్ పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గుమ్మడి సంధ్యారాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ విధి విధానాల వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పిలుపు

## వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపండి

టీడీపీ హయాంలో నిత్యావసరాల ధరలు అందుబాటులో ఉండేవని, వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు గుదిబండలా మారాయని సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేలా ఉన్నారన్నారు.



## సంక్షేమం పేరుతో దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వం

సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందోని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి విమర్శించారు. శృంగవరపుకోట మండలం భర్తాపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే లలిత కుమారి ఇదేం కర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. ఆమె గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకులు ధరలు, డీజిల్, పెట్రోల్, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగి సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ధ్వజమెత్తారు. సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను ఇష్టానుసారంగా దోచుకుంటుందని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 9261292612 నెంబరు ఏర్పాటు చేశారని, ఈ నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి తమ సమస్యలను చెప్పాలన్నారు.



LISTEN

పరవాడ మండలంలోని పి.భోనంగిలో మాజీ సర్పంచ్ రాయవరపు దేముడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి లో పాల్గొన్న మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఇతర టిడిపి నాయకులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం జె ట్యాక్స్‌లతో వ్యాపారులను దోచుకుంటోంది. ఇదేమిటని అడిగితే దాడులు, కేసులు. ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
-అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

బాధాకరం

### కందుకూరు మృతులకు బడేటి చంటి నివాళి

నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో టిడిపి కార్యకర్తలు మరణించడం బాధాకరం. స్థానిక పవర్ పేట బడేటి క్యాంపు కార్యాలయంలో మృతులకు ఏలూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నివాళులర్పించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహం

### అబద్ధపు వాగ్దానాల జగన్ ఇక ఇంటికి వెళ్లక తప్పదు

అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వానికి ఇది ఆఖరి ఛాన్స్ అని, ఇంటికి వెళ్లక తప్పదని రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డి సుబ్రమ్మాణ్యం అన్నారు. కొత్తూరులో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్తూరులో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో కాకినాడ రామారావు, రాఘవన్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యం

### ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: దాట్ల

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఐ.పోలవరం మండలం పెదమడిలో పర్యటించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి పాల్గొన్నారు.

# కందుకూరు ఘటన విషాధకరం బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

-పిఠాపురంలో సంతాప సభ
-మాజీ ఎమ్మెల్యే వర్మ నివాళి

కందుకూరులో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో టిడిపి కార్యకర్తలు చనిపోవడం బాధాకరమని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటుచేసి వారికి నివాళులర్పించారు. అనంతరం వర్మ మాట్లాడుతూ, అధినేత చంద్రబాబు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగిందన్నారు. వెంటనే సమావేశం ఆపివేసి మిగిలిన వారిని కూడా ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన వైద్యం అందించారు.



LISTEN

కందుకూరు ఘటనలో మృతులకు నివాళులర్పిస్తున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, పార్టీ నాయకులు. మృతుల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని, వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్న నేతలు.

## పోలీసుల వైఫల్యమే కందుకూరు ఘటనకు కారణం: వలవల బాబ్జి

పోలీసుల వైఫల్యమే కందుకూరు ఘటనకు కారణమని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి ఆరోపించారు. మృత వీరుల ప్రాణత్యాగం పార్టీ మరువదని తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సంతాప సభ నిర్వహించారు. ముందుగా కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. బాబ్జి మాట్లాడుతూ సభకు వచ్చే జనాలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు తగిన ఏర్పాట్లు, బందోబస్తు చేయలేకపోయారన్నారు. ఇది పూర్తిగా పోలీసుల వైఫల్యం అన్నారు. మృతుల కుటుంబాలను పార్టీ పూర్తిగా ఆదుకుంటుందన్నారు.

విషాదం

### కందుకూరు ఘటన బాధాకరం

కందుకూరు ఘటన బాధాకరం. అమరులైన పసుపు సైనికులకు సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నట్టు కాకినాడ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

బాధ్యత మరచి

### కుంటి సాకులతో పెన్షన్లు రద్దు చేయడం అన్యాయం

కుంటి సాకుతో ప్రభుత్వం అర్హులైన వారి పెన్షన్లు తీసేయడం దుర్మార్గం అని జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి కృష్ణ విమర్శించారు. స్థానిక 26 వార్డులో రావూరి అధ్యక్షతన, వార్డు టిడిపి అధ్యక్షుడు అనిమిరెడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శి యాదాల రాంబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తాండ్ర పాపారాయుడు సెంటర్ నుంచి సాయిబాబా గుడి వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నడ్డి విరిచే విధంగా జగన్ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.



LISTEN

కందుకూరు ఘటనలో మృతి చెందిన వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి, టిడిపి కార్యకర్తలు, నాయకులు.

> శవాలపై రాజకీయాలు చేయడం వైసిపికి అలవాటుగా మారింది. కందుకూరు సభలో టిడిపి కుటుంబ సభ్యులను కోల్పోయి బాధలో ఉంటే రాజకీయాలు చేస్తారా?
>
> – డూండీ రాకేష్, టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షుడు



# ధరలు భారీగా పెంచి మహిళలను మోసం చేసిన ప్రభుత్వమిది: ఉమా

ఆగ్రహం

నిత్యాసవర వస్తువుల ధరలను భారీగా పెంచి వైసిపి ప్రభుత్వం మహిళల ఉసురు పోసుకుంటోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 'ఇదేం ఖర్మ మన మహిళలకు.. మన డివిజన్‌కు..' కార్యక్రమం విజయవాడలోని 59వ డివిజన్ సింగ్‌నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమా స్థానిక మహిళలతో మాటామంతి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తాము ఇంటింటికీ వెళ్తున్నామని, ఎన్నో సమస్యలు తమకు చెబుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక పెన్షన్లు తీసేశారని, నిత్యావసర ధరలు నింగినంటాయని, టిడిపి హయాంలో రూ.500 వచ్చే కరెంట్ బిల్లులు ఇప్పుడు రూ.1,500కు చేరాయన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను, నీటి పన్ను పెంచారని, చెత్తకు కూడా పన్ను వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆఖరుకు పసిపిల్లలు తాగే పాల ధరను కూడా లీటరుకు రూ.10 పెంచారన్నారు. మళ్లీ రామరాజ్యం వచ్చి ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని చెప్పారు.

అభిమానం

### సింగ్‌నగర్‌లో ఘన స్వాగతం

ఇదేం ఖర్మ మన మహిళలకు.. కార్యక్రమంలో భాగంగా సింగ్‌నగర్ వచ్చిన టిడిపి నాయకులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మాటామంతి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు తెలిపారు.



LISTEN

కందుకూరు టిడిపి సభలో మృతిచెందిన ఎనిమిది మందికి నందిగామలోని కాకాని నగర్‌లో ఉన్న తన కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, తదితరులు



LISTEN

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని రామలింగేశ్వర నగర్‌లో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బొండా ఉమా తదితరులు

సాయంగా

### కందుకూరు మృతులకు టిడిపి నేతల ఘన నివాళి

కందుకూరులో జరిగిన టిడిపి అధినేత చంద్రబాబు భారీ బహిరంగ సభలో మృతిచెందిన ఎనిమిది మంది కార్యకర్తలకు గురువారం నాయకులు ఘన నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు టిడిపి నాయకుడు కేశినేని శివనాథ్ సానుభూతిని తెలియజేశారు. కేశినేని ఫౌండేషన్ తరఫున రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.10వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. పార్టీపై ప్రేమ, అభిమానంతో కదిలివచ్చిన కార్యకర్తలను పోగొట్టుకోవడం బాధాకరమని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బందరులో గురువారం ఆయన మాట్లాడుతూ మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. టిడిపి కుటుంబ సభ్యుల మృతి చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. 'మా కుటుంబ సభ్యులైన టిడిపి కార్యకర్తల మృతి పార్టీకి తీరనిలోటు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది.' అని పేర్కొన్నారు.

## సంక్షిప్తం

పర్యటన

### నరసరావుపేటలో టిడిపి నేతలకు ఘనస్వాగతం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట మండలం పమిడిపాడు అగ్రహారంలోని గ్రామాల్లో టిడిపి నరసరావుపేట ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు పర్యటించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఆయన అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగారు. స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరి సమస్యలు నమోదు చేసుకున్నారు.

నిరసన

### తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా తిరువూరు నియోజకవర్గంలోని గానుగపాడులో గురువారం టిడిపి నాయకులు పర్యటించారు. టిడిపి ఇన్‌చార్జి శావల దేవదత్ పాల్గొని స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓ వృద్ధ ఒంటరి మహిళ టిడిపి నాయకులతో మాట్లాడుతూ పెన్షన్ రూ.2,500 ఇచ్చి, కరెంట్ బిల్లు పేరిట రూ.1,500 తీసుకుంటున్నారని, పండుగ కానుకలు ఇవ్వడమే మానేశారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఆవేదన

### టిడిపి కార్యకర్తల మృతి బాధాకరం : దేవినేని ఉమా

కందుకూరులో టిడిపి కార్యకర్తల మృతి బాధాకరమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో గురువారం ఆయన కందుకూరు మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కుంటుపడింది. 12 గిరిజన సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం తొలగించింది.

- బొల్లినేని రామారావు, మాజీ ఎమ్మెల్యే, ఉదయగిరి

దురదృష్టకరం

సంతాపం

## కందుకూరు ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది

కందుకూరు బహిరంగ అపశృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి హరిప్రసాద్ తెలిపారు. టిడిపి కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అండగా ఉంటుందన్నారు.

పిలుపు

## సామాన్యుడికి న్యాయం కావాలంటే టిడిపిని గెలిపించాలి

కందుకూరులో బుధవారం జరిగిన టీడీపీ బహిరంగ సభ తొక్కిసలాటలో కందుకూరు మండలం కొండముడుసు పాలెం గ్రామస్తుడు కలవకూరి యానాది మృతిచెందారు. ఆయన భౌతిక కాయాన్ని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి తరపున మట్టి ఖర్చులకు రూ.50వేలు అందజేశారు. కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలియజేశారు.

విజ్ఞప్తి

## వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపండి: కందుల

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని 22వ వార్డ్ లో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం నిర్వహించారు. కందుకూరు తొక్కిసలాటలో మృతిచెందిన టిడిపి కార్యకర్తలకు సంతాపం తెలిపారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం ఖర్మ పాంప్లేట్స్ పంచుతూ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు.



LISTEN

కందుకూరు బహిరంగ తోపులాటలో మృతి చెందిన వారి కుటుంబాలను ఓదార్చుతున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

# జగన్ సర్కారు నిర్ణయాలతో వ్యాపార రంగం నాశనం: హరిప్రసాద్

ఇదేం ఖర్మ

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల దెబ్బకు వ్యాపార రంగం నాశనమైందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడిపాక హరిప్రసాద్, పాలేటి రామకృష్ణ ఆరోపించారు. టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు గుండి రాకేష్ ఆదేశాల మేరకు చినగంజాం గ్రామంలో ఇదేం ఖర్మ వ్యాపారులకు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మోటుమర్రి రామసుబ్బారావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గోడ పత్రికలను టీడీపీ నాయకులు ఆవిష్కరించారు.

పాలన మారాలి

### పార్టీలకు అతీతంగా నష్టం

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో పార్టీలకు అతీతంగా అందరూ నష్టపోతున్నారని హరిప్రసాద్, రామకృష్ణ న్నారు. ఈ పరిస్థితులు మారాలంటే తిరిగి టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు.

తదనంతరం గ్రామంలోని పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సోపిరాల రైల్వేగేటు సెంటర్‌లోని ఆర్అండ్‌బి రహదారిపై నాయకులు, కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. అన్యాయం, అరాచకాలతో సాగుతున్న వైసీపీ పాలనను తరమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద వీరయ్య, అబ్దుల్ కలాం అజాద్, నాయకులు యార్లగడ్డ లక్ష్మీ, పద్మ, టీ.జయరావు, రాయని ఆత్మారావు పాల్గొన్నారు.



LISTEN

కందుకూరులో జరిగిన టీడీపీ బహిరంగ అపశృతిలో కొండముడుసు పాలెం గ్రామస్తుడు కలవకూరి యానాది మృతిచెందారు. భౌతిక కాయాన్ని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సందర్శించారు.

## కందుకూరు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం

కందుకూరు ఘటన తనను కలచి వేసిందని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రిలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పరామర్శించారని, మెరుగైన వైద్యం అందించమని వైద్యులకు సూచించారని రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. వారంతా త్వరగా కోలుకోవాలని తాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

చైతన్యరథం



కందుకూరు సభలో టిడిపి కార్యకర్తల మృతి బాధాకరం. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను.
- పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి మైదుకూరు ఇన్‌చార్జి

https://www.telugudesam.org/

సంతాపం

ఆవేదన

## కార్యకర్తల మృతి టిడిపికి తీరని లోటు

కందుకూరు ఘటనలో టిడిపి కుటుంబ సభ్యుల మృతి చాలా బాధాకరమని మదనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల చిత్రపటాలకు నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఆయన సంతాపం తెలిపారు. టిడిపి కార్యకర్తల మృతి తీరని లోటని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందన్నారు.

అంజలి

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

కందుకూరు సభలో విషాదం చోటుచేసుకోవడం ఎంతో దిగ్భ్రాంతికరమని ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఎమ్మిగనూరులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నివాళి

## కందుకూరు మృతులకు టిడిపి నేతల శ్రద్ధాంజలి

నెల్లూరు జిల్లా కందుకూరు సభలో టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభకు వచ్చి ప్రమాదవశాత్తూ మరణించిన ఎనిమిది మందికి టిడిపి పత్తికొండ నియోజకవర్గ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఘటన జరిగిన వెంటనే మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని ప్రకటించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.



LISTEN

'రైతు కోసం తెలుగుదేశం' పాదయాత్రలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత. గురువారం 16 కిలోమీటర్లు నడిచారు.

దిగ్భ్రాంతి

## కందుకూరు ఘటన ఎంతో విచారకరం: పుత్తా నరసింహారెడ్డి

కందుకూరు సభలో మృతిచెందిన కార్యకర్తలకు టిడిపి కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ నాయకుడిపై నమ్మకంతో, భరోసాతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకున్నారు.

# వ్యవస్థలను మంట గలుపుతున్న విధ్వంసకర, దోపిడీ పాలన: భూమా

నంద్యాలలో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భూమా బ్రహ్మానందరెడ్డి ఫైర్

ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం వ్యవస్థలను మంట గలుపుతోందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా గురువారం నంద్యాల పట్టణంలోని 14వ వార్డులో భూమా బ్రహ్మానందరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమా ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. విధ్వంసం. దోపిడీ మినహా మూడున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని మరిచి పోయిందన్నారు. ఇప్పటిదాకా మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రతిపక్షాన్ని తిట్టిపోసిన జగన్.. తాజాగా ఐఏఎస్‌లను ప్రతిపక్షం, మీడియాపైకి ఉసిగొల్పుతున్నారన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఇంతటి దిగజారుడు రాజకీయం తగునా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు.

ఆగ్రహం

### నంద్యాలలో అభివృద్ధి ఏదీ?

స్థానిక మ్మెల్యే శిల్పా హయాంలో నంద్యాల పట్టణంలో అభివృద్ధి శూన్యమని భూమా పేర్కొన్నారు. జగన్ సర్కార్‌ను, శిల్పా సామ్రాజ్యాన్ని ప్రజలు నిలువునా ముంచేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు.



LISTEN

కందుకూరు సభలో మృతిచెందిన ఎనిమిది మందికి నివాళులర్పిస్తున్న టిడిపి పెనుగొండ ఇన్‌చార్జి బికె పార్థసారథి తదితరులు

చైతన్యరథం
https://www.telugudesam.org/

పసుపు జెండా కోసం నిత్యం పాటుపడుతూ, అదే పసుపు జెండాను భుజాన వేసుకుని ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన నా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మరణానికి చింతిస్తున్నాను.
- బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, పెనమలూరు





LISTEN

కందుకూరు ఘటనలో మరణించిన టిడిపి కార్యకర్తల చిత్రపటానికి దేవినేని ఉమామహేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నేతలు పాల్గొన్నారు.

నిరసన

## పసుపు సైనికులకు అశ్రునివాళి

పసుపు సైనికులకు ఆత్మ శాంతి చేకూరాలని చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు గురువారం నివాళులర్పించారు. చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో తొక్కిసలాటలో అసువులు బాసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైల బలరాం, రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు మాట్లాడుతూ నెల్లూరులో జరిగిన ఘటన బాధాకరం అని, అసువులు బాసిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహంతి రమణ మూర్తి, మహంతి అప్పల నాయుడు, నాగరాజు, అరతి సాహు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

# కందుకూరు మృతులకు టిడిపి నేతల సంతాపం

-రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యాలయాల్లో నివాళులు
-బాధితులకు అండగా ఉంటామన్న టిడిపి నేతలు

నెల్లూరు జిల్లా కందుకూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఎనిమిది మంది దుర్మరణం చెందడం విషాదకరమని తెదేపా నేతలు వంగాల శివరామి రెడ్డి, సాయి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా లు పేర్కొన్నారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు పార్టీ కార్యాలయం లో దుర్ఘటనలో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులకు పార్టీ శ్రేణులతో కలిసి సంతాపం ప్రకటించారు. మృతుల ఆత్మ కు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మృతుల కుటుంబాలకు దేవుడు మనోధైర్యం కల్పించాలని, తెలుగుదేశం శ్రేణులు వారికి అనివిధాలా అండగా నిలబడాలని కోరారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరపున రూ. 10 లక్షల ఆర్థిక సహాయంతో పాటుగా ఇతర అన్నివిధాలా ఆదుకుంటామని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని వారు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరణించిన వారికి సంతాపం తెలియజేశారు. మరణించిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పత్తికొండ పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నియోజకవర్గస్థాయి సమావేశంలో మృతులకు నివాళు లు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించారు. త్రొక్కిసలాటలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని సమావేశంలో నాయకులు భగవంతుని ప్రార్థించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని టిడిపి కార్యాలయాల్లో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని మౌనం పాటిస్తూ అంజలి ఘటించారు.

సాయం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన టిడపి బహిరంగ సభలో తొక్కిసలాటలో గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చులూరి పురుషోత్తం మృతి చెందాడు. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మృతిని భౌతికాయాన్ని సందర్శించికి పూలమాల వేసి నివాళుర్పించారు. వారి కుటుంబాన్ని ఖర్చులకు రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.



పర్యటన

## 1న గుంటూరుకు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు జనవరి 1వ తేదీన ఆదివారం గుంటూరు నగరంలో పర్యటించానున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎన్నారై టిడిపి సెల్ ఆధ్వర్యంలో పేదలకు అన్నగారి జనతా వస్త్రాలను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పంపిణీ చేయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. కావున నేతలు, కార్యకర్తలు పాల్గొన్ని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# వైసిపి పాలనలో కుంటుపడిన అభివృద్ధి: బొరగం

ఏలూరు జిల్లాలోని కుక్కునూరు మండలం పెదరావిగూడెం గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని టీడీపీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజల తరపున టీడీపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా 091 92612 92612 నంబరుకు అందరితో మిస్డ్ కాల్ ఇప్పించాలని నాయకులకు, కార్యకర్తలకు బొరగం శ్రీనివాసులు దిశానిర్దేశం చేశారు.



LISTEN

బొరగం శ్రీనివాసులు ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1879



రమణ మహర్షి జయంతి. అసలు పేరు వేంకటరామన్ అయ్యర్. భగవాన్ రమణ మహర్షి పేరుతో ప్రాచుర్యం పొందారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

శుక్రవారం, 30 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



ఎన్టీఆర్ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి గవర్నర్ కృష్ణకాంత్‌ను కలుసుకున్నప్పటి దృశ్యం.

## కార్యకర్తల పట్ల టిడిపి నిబద్ధత

నెల్లూరు జిల్లా కందుకూరులో బుధవారం నాటి దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడం మనసును కలిచి వేసే సంఘటన. సంపదైన కార్యకర్తలను పోగొట్టుకోవడం పార్టీకి తీరని లోటు . ఈ సంఘటన జరిగిన వెంటనే చంద్రబాబు స్పందించిన తీరు ప్రశంసనీయంగా, బాధ్యతాయుతంగా ఉంది. విషయం చూచాయగా తెలియగానే ప్రసంగాన్ని ఆపేసి పూర్తి వివరాలు వాకబు చేశారు. విషాదం చోటుచేసుకుందని తెలుసుకొని మౌనం పాటించారు. కార్యక్రమాన్ని రద్దు చేసుకొని హుటాహుటిన ఆసుపత్రికి తరలి వెళ్లారు. మృతుల కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించి కొండంత ధైర్యం ఇచ్చారు. గురువారం మృతులందరి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉండి కుటుంబ పెద్దగా మాదిరిగా వ్యవహరించి కార్యకర్తల పట్ల తమకు గల ఆప్యాయతను నిరూపించారు. ఆప్తులను కోల్పోయి కుటుంబ సభ్యులు రోదిస్తున్న వేళ వైసిపి శవరాజకీయాలు చేయడం తీవ్ర ఆక్షేపించదగ్గ అంశం. పార్టీల ర్యాలీలు, రోడ్ షోలలో ప్రమాదాలు జరగడం కార్యకర్తలు చనిపోవడం గతంలోనూ జరిగాయి. జగన్ ప్రతిపక్ష నేతగా నిర్వహించిన రోడ్ షోలో మండపేటలో గోడ కూలి ఒకరు, కుప్పం తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందారు చంద్రబాబు రోడ్ షోలకు భద్రత విషయంలో వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది. అప్పుడు వందల మంది పోలీసులతో జగన్ పాదయాత్రకు బందోబస్తు ఏర్పాటు చేస్తే, చంద్రబాబు రోడ్ షోలలో పట్టుమని పదిమంది పోలీసులు కూడా కనిపించడం లేదు.

## మేమున్నామంటూ నేతల ఔదార్యం

కందుకూరు దుర్ఘటనలో పోయిన ప్రాణాలను తిరిగి ఇవ్వలేకపోవచ్చు గాని కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటి మాదిరిగానే ముందుకు రావడం కార్యకర్తల పట్ల పార్టీ బాధ్యతను చాటి చెబుతోంది. మృతుల కుటుంబాలలో వారి పిల్లలను చదివించి, ప్రయోజకులను చేసే బాధ్యత ఎన్టీఆర్ ట్రస్ట్ చూసుకుంటుందని ఆయన మాట ఇవ్వడం మృతుల కుటుంబికుల్లో ఎంతగానో భరోసా కలిగించారు. పార్టీ నేతలు ఇచ్చే విరాళాలు కూడా అందజేస్తామని చెప్పటం వారికి ఎంతో ధైర్యం ఇచ్చింది. ప్రధాని మోడీ సైతం మృతుల కుటుంబాలకు రెండు లక్షలు ఎక్స్ గ్రేషియాగా ప్రకటించడం, తాము కూడా విరాళాలిస్తామని తానా ప్రకటించడం వారి ఔదార్యాన్ని చాటుతున్నాయి.

## ఇదీ మానవత్వమంటే, మోడీకి టిడిపి శ్రేణులు హ్యాట్సాఫ్!




శ్రీనివాస ప్రసాద్

కందుకూరు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తెలుగుదేశం పార్టీ యావత్తు అండగా నిలిచి కుటుంబ సభ్యులకు సాంత్వన చేకూర్చింది. టిడిపి అనేది వసుధైక కుటుంబమని మరోసారి రుజువైంది. జరిగింది దురదృష్టకర సంఘటన. పోయిన ప్రాణాలు తీసుకురావటం ఎవరికీ సాధ్యం కాదు. అయితే వారి కుటుంబాలకు ఆ లోటు తెలియకుండా పెద్దగా చంద్రబాబు చూపిన బాధ్యత మానవత్వానికి దర్పణం పట్టింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వానికంటే ముందుగా స్పందించి మృతుల కుటుంబాలకు 2 లక్షల



వంతున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సాధారణంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రధాని స్థాయిలో స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించటం ఆనవాయితీ. అందుకు భిన్నంగా కందుకూరు దుర్ఘటనపై సాక్షాత్తు ప్రధాని స్పందించటం ఆయన సహృదయతకు నిదర్శనం. ఇదీ అసలైన మానవత్వం అంటే. ప్రధాని ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబాలకు ఎంతో ఓదార్పు నిచ్చింది. ప్రధానికి టిడిపి శ్రేణులు హ్యాట్సాఫ్ చెప్పాయి. చంద్రబాబు నిర్వాకం కారణంగానే ఆ సంఘటన జరిగిందని, మంత్రి కాకాణి వంటి నాయకులు టిడిపిపై బురదజల్లే ప్రయత్నం చేశారు. వారందరికీ ప్రధాని చర్య చెంపపెట్టు వంటిదే. బాధితుల సానుభూతి కంటే జరిగిన సంఘటనను రాజకీయం చేయాలని చూడటం అధికార పార్టీ నీచత్వానికి పరాకాష్ట. ఆ దుర్ఘటన జరిగిన తర్వాత నిమిషాల వ్యవధిలోనే చంద్రబాబు స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించటం ఒక ఎత్తయితే, మృతులకు అంత్యక్రియలు జరిగే వరకు పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేయటం మరోఎత్తు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరి ఇళ్ళకూ చంద్రబాబు స్వయంగా వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రధాని ఊరడింపు బాధిత కుటుంబాలకు సాంత్వన చేకూరిస్తే, చంద్రబాబు చర్య వారికి భవిష్యత్‌పై భరోసా నిచ్చింది.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



"కందుకూరు ఘటన చాలా బాధాకరం. ఈ విషాధ ఘటనలో కొన్ని పిచ్చి కుక్కలు విమర్శిస్తున్నాయి. ప్రధాని మోదీ స్పందించారు. నష్టపరిహారం ప్రకటించారు. అందరూ స్పందించాక రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. - గౌతు శిరీష్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## ఏమన్నారంటే



### కార్యకర్తలు ఇలా మృతి చెందడం విచారకరం: కొనకళ్ళ

పార్టీకి కార్యకర్తలే బలం అటువంటి కార్యకర్తలే ఇలా ప్రమాదంలో మృతి చెందడం చాలా విచారకరమని మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు అన్నారు. మరణించిన వారికి మృతికి నివాళులర్పించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ, కందుకూరు నియోజకవర్గంలో టీడీపి సభ జరుగుతుండగా చోటు చేసుకున్న తోపులాటలో ప్రమాదవశాస్తూ 8 మంది టీడీపి కార్యకర్తలు మృతి చెందడం, మరికొందరు ఆసుపత్రి పాలవడం చాలా దురదృష్టకరమన్నారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను .ఆసుపత్రిపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని అయన అన్నారు



### సంతాప సభగా మారడం బాధాకారం: శ్రీనివాసరెడ్డి

కందుకూరు బహిరంగ సభ సంతాప సభగా మారడం అత్యంత బాధకరమని టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన మన కార్యకర్తల మృతి పార్టీకి తీరనిలోటు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు. వారంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఆసుపత్రిపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు.



### పిఎం స్పందించినా, సిఎం మనసు చలించలేదు: అనిత

కందూకూరు ఘటనతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించినా, రాష్ట్ర ముఖ్యమంత్రి మనస్సు చలించలేదని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శవ రాజకీయాలు చేయడంలో జగన్ దిట్ట అని విమర్శించారు. ప్రభుత్వ, ఇంటిలిజెన్స్ వైఫల్యం వల్లే కందుకూరు దుర్ఘటన జరిగిందన్నారు. ఓదార్పు యాత్ర, జగన్ పాదయాత్రలో చనిపోయిన వారి కుటుంబాలకు టీడీపి ప్రభుత్వం చంద్రన్నబీమా కింద ఆర్థికసాయం చేసిందని గుర్తు చేశారు. వైసిపి మంత్రులు శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి రూపాయి సాయం అందలేదని వాపోయారు.



### పోలీసులు భద్రత కల్పించడంలో విఫలం: బోండా

సభకు పెద్దఎత్తున ప్రజానీకం హాజరవుతారని సమాచారం ఉన్న పోలీసులు భద్రత కల్పించడంలో విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు. చనిపోయిన ఒక్కొక్కరికి పార్టీ తరఫున 15 లక్షలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. వైసీపీ నేతలు దీన్ని కూడా రాజకీయాలకు ముడి పెట్టడం తగదన్నారు. కందుకూరులో నిన్న చంద్రబాబు సభ జరిగిన ప్రాంతంలోనే గతంలో వైఎస్, విజయమ్మ, జగన్ అందరూ గతంలో అక్కడే మీటింగ్ ఏర్పాటు చేశారని బోండా ఉమ పేర్కొన్నారు. దుర్మార్గపు పాలన అంతం చేయడానికి ప్రజానీకం భారీ ఎత్తున చంద్రబాబు సభలకు హాజరవుతున్నారన్నారు.

## పరామర్శ



LISTEN

కందుకూరు ఘటనలో మృతి చెందిన టీడీపి కార్యకర్తల కుటుంబాలను చంద్రబాబు పరామర్శించారు. మృతులకు నివాళి అర్పించారు.



LISTEN

కందుకూరు ఘటనలో మృతి చెందిన టీడీపి కార్యకర్తల కుటుంబాలకు చంద్రబాబు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# టిడ్కో గృహ ప్రవేశాలెప్పుడో?

## లబ్ధిదారుల్లో నైరాశ్యం




కాకినాడ నగరంలో అయిదేళ్లుగా టిడ్కో ఇళ్లు పేదల దరి చేరడం లేదు. అప్పులు చేసి రూ.లక్ష చొప్పున లబ్దిదారుని వాటా చెల్లించి, వడ్డీ కట్టలేక అల్లాడుతున్న పేదలకు గూడు దక్కడం లేదు. డిసెంబరులో గృహ ప్రవేశాలు చేయిస్తామని స్థానిక ప్రజాప్రతినిధి ఇచ్చిన మాట నీటి మూటగా మిగిలిపోతోంది. దీన్ని ఫిబ్రవరి వరకు వాయిదా వేయడంతో లబ్దిదారుల్లో నైరాశ్యం నెలకొంటోంది. ప్లాట్ల నిర్మాణం 95 శాతం పూర్తయినా, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం లేదు.

రూ.15 కోట్లు కేటాయించినా...

నగరంలోని పర్లో పేటలో నిర్మించిన ఈ గృహ సముదాయం వద్ద రూ.15 కోట్లతో తాగునీరు, డ్రెయినేజ్, మురుగునీటి శుద్ధి కేంద్రం, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించేందుకు టెండర్లు పిలిచి, జులైలో అగ్రిమెంట్ జరిగినా ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. రూ. 4 కోట్లతో విద్యుత్తు సౌకర్యం కల్పించడానికి నిర్ణయించినా ఫలితం లేదు. ఈపీడీసీఎల్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సొమ్ములు చెల్లించకపోవడంతో ఇక్కడ విద్యుత్తు వెలుగులు అగమ్యగోచరంగా మారింది. ఈ గృహ సముదాయంలో ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు బ్యాంకు రుణం, ప్రభుత్వం రాయితీ చెల్లించినా నిర్మాణాలు పూర్తి కావడంలేదు.



సాంకేతికం

చైతన్యరథం

https://www.telugudesam.org/

యూట్యూబ్‌లో ఏదైనా వీడియో చూస్తున్నప్పుడు అందులోని ఓ సీన్, సన్నివేశం చూడాలనుకుంటే ఆ పదాన్ని వీడియోలో కుడివైపు కింద ఉండే సెర్చ్‌బార్‌లో టైప్ చేస్తే దానికి సంబంధించిన విజువల్స్ వస్తాయి.

# టెక్ లవర్స్‌కి 2023 పండగే 'కొత్త' టెక్నాలజీలు వచ్చేస్తున్నాయ్

టెక్ లవర్స్‌కి 2023 ఓ కొత్తశకం అని చెప్పొచ్చు. కొత్త సంవత్సరంలో టెక్నాలజీలో మార్పులు ఊహించని విధంగా ఉండబోతున్నాయి. వీటిలో అన్నింటికంటే ముఖ్యమైంది 'వెబ్ 3.0'. 1991లో మొదలైన వరల్డ్ వైడ్ వెబ్‌లో ఇప్పుడు లేటెస్ట్ జనరేషన్ '3.0' రాబోతుంది. 'వెబ్ 0.0'లో ఇంటర్నెట్‌లో టెక్స్ట్ ద్వారా మాత్రమే కమ్యూనికేషన్ జరిగేది. 1994 నుంచి 2000 వరకూ నడిచిన 'వెబ్ 1.0'లో ఇంటర్నెట్‌లో సెర్చింగ్ మొదలైంది. 2000 తర్వాత వచ్చిన 'వెబ్ 2.0'తో రకరకాల వెబ్సైట్లు, సోషల్ మీడియా లాంటివాటికి అవకాశం ఏర్పడింది. అయితే 2023లో రాబోతున్న 'వెబ్ 3.0'తో ఇంటర్నెట్ ఫ్యూచర్ మారబోతుంది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌లో ఇది కొత్త మార్పులు తీసుకురాగలదు. ఇంటర్నెట్‌లో ఉండే రకరకాల సైట్లు యూజర్ల డేటాను ఉపయోగించుకుంటాయి. వెబ్ 3.0లో అది కుదరదు. డేటాను ఉపయోగించుకుంటే యూజర్లకు పరిహారం చెల్లించాల్సి వస్తుంది. ఇంటర్నెట్ అందరికీ ఓపెన్, సేఫ్‌గా అందుబాటులో ఉంటుంది. ఇంటర్నెట్‌పై ఎవరూ అధికారం చెలాయించలేరు. ఇది సెక్యూరిటీ, ప్రైవసీని మరింత మెరుగుపరుస్తుంది. డీసెంట్రలైజ్డ్ అప్లికేషన్స్(డాప్స్) పేరుతో పనిచేసే కొత్త అప్లికేషన్లు రాబోతున్నాయి. ఇవి మల్టిపుల్ సర్వర్లతో పనిచేస్తాయి. ఇవి వస్తే ఇంటర్నెట్‌లో ఉండే థర్డ్‌పార్టీ యాప్స్, సాఫ్ట్‌వేర్స్‌పై ఆధారపడాల్సిన పని ఉండదు. ఇవి వెబ్సైట్లు, యాప్‌లు, మెషీన్ లెర్నింగ్, బిగ్‌డేటా, డీసెంట్రలైజ్డ్ లెడ్జర్ వంటి టెక్నాలజీల ఆధారంగా పనిచేస్తాయి. మనుషుల తరహాలో డేటాను ఉపయోగించుకుని, దాన్ని కంట్రోల్ చేస్తూ పనిచేయగలవు. వచ్చేఏడాది 'సూపర్ యాప్స్' కూడా కనువిందు చేయనున్నాయి. ఒకే యాప్‌తో పలురకాల పనులు చేసుకునే సూపర్ యాప్స్ సంఖ్య మరింత పెరగొచ్చు. 'టాటా నియో', 'జియో', 'పేటీఎం', 'ఎస్బీఐ యోనో' వంటి కొన్ని యాప్లను సూపర్ యాప్‌గా చెప్పుకోవచ్చు. ఇవి ఒకటికంటే ఎక్కువ ఫీచర్లు, సర్వీసలను అందిస్తాయి. ఇక వీటితోపాటు వచ్చే ఏడాది ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం రెట్టింపు అవుతుందని అంచనా. అలాగే ఎయిర్ ట్యాక్సీలు కూడా చాలాదేశాల్లో కనిపించబోతున్నాయి.




వచ్చే ఏడాది మొబైల్ ఫోన్స్ వాడకం, సేల్స్ దాదాపు డబుల్ అయ్యే అవకాశం ఉంది. ఆరోగ్యాన్ని మానిటర్ చేసుకోవడం కోసం కొత్త కొత్త వేరబుల్ గాడ్జెట్లు వస్తాయి. అంటే స్మార్ట్ వాచీలు, ఫిట్‌నెస్ బ్యాండ్‌తో పాటు మొండి జబ్బులను కూడా ట్రాక్ చేసే గాడ్జెట్లు వస్తాయన్నమాట.

## సలహాలు



### ఒక్క సెట్టింగ్‌తో స్పామ్‌కాల్స్ బ్లాక్ చేయండి

స్టెప్ 1: మీ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో కాల్స్ చేసేందుకు ఫోన్ యాప్‌ని ఓపెన్ చేసి పైన మూడు చుక్కలపై క్లిక్ చేయండి.
స్టెప్ 2: సెటింగ్స్ ఆప్షన్‌పై క్లిక్ చేసి, స్పామ్ అండ్ కాల్ స్క్రీన్ ఆప్షన్‌పై నొక్కండి.
స్టెప్ 3: సీ కాలర్ & స్పామ్ ఐడి ఆప్షన్ ఆఫ్ చేస్తే ఆన్ చేయండి.

ఈ ఆప్షన్స్ మీకు పని చేయకపోతే ఆండ్రాయిడ్ యూజర్లు కాల్స్ స్పామ్‌గా గుర్తించవచ్చు, కొన్ని సెట్టింగ్‌లను మార్చడం ద్వారా వాటిని మాన్యువల్‌గా బ్లాక్ చేయవచ్చు.

స్టెప్ 1: మీ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఫోన్ యాప్‌ని తెరవండి.
స్టెప్ 2: ఇక్కడ రీసెంట్ ట్యాబ్‌పై నొక్కండి. ఇప్పుడు మీరు స్పామ్‌గా రిపోర్ట్ చేయాలనుకుంటున్న కాల్‌పై క్లిక్ చేయండి.
స్టెప్ 3: తర్వాత బ్లాక్ లేదా రిపోర్ట్ స్పామ్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

## గాడ్జెట్స్



**Realme GT 2 Pro..** ఈ ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీని కెమెరా ప్రధాన లెన్స్ 50 మెగాపిక్సెల్స్, హ్యాండ్‌సెట్ 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 2 మెగాపిక్సెల్ మైక్రోస్కోప్ లెన్స్‌తో వస్తుంది. ఈ ఫోన్ సెల్ఫీ కోసం 32-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాను కలిగి ఉంది.




**Samsung Galaxy S22 Plus..** 5G 8GB RAM, 128GB స్టోరేజ్‌తో అన్ని కలర్ వేరియంట్‌లలో ఉంది. 50-మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 3X ఆప్టికల్ జూమ్‌తో కూడిన 10-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ కూడా ఉన్నాయి. సెల్ఫీ కోసం 10 మెగాపిక్సెల్ కెమెరా ఉంది.



**ఐఫోన్ 13..** 12 మెగా పిక్సెల్స్, అల్ట్రా వైడ్ కెమెరాను అందిస్తోంది. ఈ ఐఫోన్‌లో, వినియోగదారులకు ఫోటోగ్రాఫిక్ స్టైల్, స్మార్ట్ హెచ్‌డిఆర్ 4, నైట్ మోడ్, 4కె డాల్బీ విజన్ హెచ్‌డిఆర్ రికార్డింగ్ వంటి గొప్ప ఫీచర్లు అందించబడ్డాయి. సెల్ఫీ కోసం 12-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

**Google Pixel 7..** ఈ ఫోన్ కెమెరా ఫీచర్స్ అదుర్స్ అని చెప్పాలి. ఫోన్ కెమెరా, మంచి పెర్ఫార్మెన్స్ ప్రాసెసర్, అద్భుతమైన ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ కెమెరా ఐఫోన్ కెమెరాకు చాలా పోటీని ఇస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీనిలో 50-మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్-యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్, 2-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్-యాంగిల్ కెమెరా ఉంది.





**Oppo ఫైండ్ X5 ప్రో..** ఈ స్మార్ట్‌ఫోన్‌లో అత్యుత్తమ కెమెరా సెటప్ ఇవ్వడం జరిగింది. ఇది అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పని చేస్తుంది. మంచి క్లారిటీతో ఫోటో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్ కెమెరా, 50 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 13 మెగాపిక్సెల్ టెలిఫోటో కెమెరా ఉన్నాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వచ్చే శాసన సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బిజెపి మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని ఉధృతం చేస్తోంది. ప్రజల మధ్య చిచ్చుపెట్టి అధికారంలోకి రావడం బిజెపికి అలవాటే.
-సీఎం ఇబ్రహీం, జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు







# ఉజ్బెక్‌లో 18 మంది పిల్లల మృతి భారతీయ మందుపై ఆరోపణలు

ఉజ్బెకిస్థాన్‌లో భారత్‌లో తయారైన దగ్గు మందు కారణంగా 18 మంది పిల్లలను మరణించారని ఉజ్బెక్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోపించింది. ఈ ఔషధం విషపూరిత రసాయనాలతో తయరైందని ఆ శాఖ తెలిపింది. కాగా, రెండు నెలల తర్వాత గాంబియా అధికారులు 66 మంది పిల్లల మరణాలకు భారతదేశం నుంచి దిగుమతై వచ్చిన మరొక కలుషితమైన సిరప్ కారణమని ఆరోపణలున్నాయి. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న 21 మంది పిల్లల్లో 18 మంది పిల్లలకు ప్రామాణిక మోతాదులను మించిన మొత్తంలో పీడియాట్రిక్ సిరప్-డాక్-1 మాక్స్ తీసుకున్న తరువాత మరణించారని ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ మందును భారతీయ సంస్థ మారియన్ బయోటెక్ తయారు చేసింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన వెబ్‌సైట్‌లో డిసెంబర్ 27 మీడియా విడుదలలో ప్రాథమిక ప్రయోగశాల అధ్యయనాలలో ఈ సిరప్ (బ్యాచ్) ఇథిలీన్ గ్లైకాల్‌ను కలిగి ఉందని తేలింది. ఇది తీవ్రమైన మూత్రపిండాల గాయానికి కారణమయ్యే విషపదార్థం. ఉజ్బెక్ మంత్రిత్వ శాఖ వాదనలకు స్పందించడానికి మారియన్ బయోటెక్ అధికారులు బుధవారం అందుబాటులో లేరు. నోయిడాలోని మారియన్ బయోటెక్ కార్యాలయాలకు చేసిన ఫోన్‌కాల్‌లకు సమాధానం లేదు. ఈ వార్తాపత్రిక విడుదలపై ప్రతిస్పందనను కోరుతూ, భారతదేశంలో కూడా ఈ ఔషధాన్ని విక్రయిస్తున్నారా అంటూ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా స్పందించలేదు.

అధికారికం

## నేడు బెంగాల్‌లో ప్రధాని మోదీ పర్యటన

రాష్ట్రంలో రూ.7,800 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు, హౌరా, న్యూ జల్‌పైగురిలను కలుపుతూ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించేందుకు ప్రధాని మోదీ శుక్రవారం పశ్చిమ బెంగాల్‌కు వెళ్లనున్నారు. కోల్‌కతాలో జరిగే నేషనల్ గంగా కౌన్సిల్ (ఎన్‌జిసి) రెండవ సమావేశానికి కూడా మోదీ అధ్యక్షత వహిస్తారు.



కొత్తదనం

## అహ్మద్‌నగర్ పేరు మార్పునకు ప్రతిపాదనలు

అహ్మద్‌నగర్ పేరును "పుణ్యశ్లోక్ అహల్యాదేవి నగర్"గా మార్చే ప్రతిపాదనను సమర్పించాలని మహారాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని కోరిందని విద్యాశాఖ మంత్రి దీపక్ కేసర్కర్ శాసన మండలిలో తెలిపారు. నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి పంపే ముందు ఈ ఆలోచనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం కోసం సమర్పిస్తారు.



నేరం

## లైంగిక వేధింపుల కేసులో 7 ఏళ్ల జైలు

కేరళలోని త్రిసూర్‌లోని తన డియోసెస్‌లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో రాజు కోకన్ క్యాథలిక్ మతగురువుకు ప్రత్యేక పోక్సో కోర్టు బుధవారం ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ సంఘటన 2014లో జరిగింది. నిందితుడు పారిపోయాడు. అయితే, కేరళ పోలీసులు అతడిని తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో గుర్తించి పట్టుకున్నారు.

రూల్స్ ప్రకారమే

## భద్రతా మార్గదర్శకాలు ఉల్లంఘించిన రాహుల్ గాంధి



నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీకి అధికారులు పూర్తి భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే ఆయన స్వయంగా భద్రతా ప్రోటోకాల్‌లను ఉల్లంఘించారని ప్రభుత్వాధికారులు గురువారం చెప్పారు. దేశ రాజధానిలో భారత్ జోడో యాత్ర సందర్భంగా భద్రతా ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపిస్తూ, మార్చ్‌లో పాల్గొనే గాంధీ, ఇతరుల భద్రతను నిర్ధారించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ బుధవారం హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. అయితే మార్గదర్శకాల ప్రకారం రాహుల్ గాంధీకి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

ఎన్నికల వేళ

## ఎంపి, రాజస్థాన్‌లో నాయకత్వ మార్పు యోచన: బిజెపి

గుజరాత్ మోడల్ మాదిరిగానే త్వరలో ఎన్నికలకు వెళ్లనున్న రెండు రాష్ట్రాల్లో నాయకత్వాలను మార్చాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ అధికారంలోకి రావాలంటే నాయకత్వ మార్పు తప్పనిసరని పార్టీలో పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో పాలకపార్టీగా బీజేపీ ఉండగా, రాజస్థాన్‌లో ప్రతిపక్షంలో ఉంది. ఇదే డిమాండ్‌తో ఎన్నికలకు యేడాది ముందు, గుజరాత్‌లో బిజెపి నాయకత్వాన్ని మార్చుచేసి అనూహ్య ఫలితాలు సాధించింది.

# ప్రపంచం



ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి పుతిన్‌ను చంపాలని అమెరికా ప్లాన్ చేస్తుంది. రష్యాపై పశ్చిమ దేశాల విధానం అత్యంత ప్రమాదకరం. జెలన్‌స్కీ అమెరికా పర్యటనలో ఈ చర్చలు జరిగాయి. - సెర్గీ లావ్రోవ్, రష్యా విదేశాంగ మంత్రి





LISTEN

కోవిడ్ -19 వైరస్ నియంత్రణలను తగ్గించడం వల్ల పాస్పోర్టు, వీసాల జారీని పునఃప్రారంభించాలని తీసుకున్న నిర్ణయాన్ని చైనా స్పష్టంగా ప్రకటించలేదు. పరిస్థితిని హైప్ చేసినందుకు పాశ్చాత్య మీడియాను నిందించింది.

# ఆందోళన కలిగిస్తున్న చైనా గోప్యత

## వచ్చేవారికి కరోనా పరీక్ష తప్పనిసరి

చైనా నుంచవచ్చే ప్రయాణీకులకు కోవిడ్-19 పరీక్షలు తప్పనిసరని అమెరికా, జపాన్, బ్రిటన్ తదితర దేశాలు ఇతరులు ప్రకటించడంతో ప్రపంచవ్యాప్తంగా కొంతమేరకు చర్చ కొనసాగుతోంది. ఇప్పటివరకు కొత్త వేరియంట్లకు సంబంధించి వివరాలు లేవు. కానీ ట్రాక్ రికార్డును బట్టి ఒకవేళ కొత్తవేరియంట్లు ప్రవేశించినా తాజా వ్యాప్తికి సంబంధించి చైనా బహిరంగంగా ప్రకటించే అవకాశాలు లేకపోవడం, ఒక్కసారిగా దేశ హద్దులను జనవరి 8వ తేదీ నుంచి తెరుస్తున్నామని తేల్చిచెప్పడం ప్రపంచ దేశాల ఆందోళనకు కారణంగా నిలుస్తోంది. దాంతో చైనా నుంచి వచ్చే ప్రయాణికులకు కరోనా పరీక్షలు తప్పనిసరని, పాజిటివ్ వస్తేనే తమ దేశంలోకి అనుమతిస్తామనే సంకేతాలు అమెరికా, జపాన్, బ్రిటన్ దేశాలు ప్రకటించాయి. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఈ వారారంభంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. చైనా ఆసుపత్రుల్లో పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకుంటే కొత్త వేరియంట్లపై అక్కడ నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తాయి. చైనా భూభాగంలో ఏం జరుగుతోందో తెలియని అయోమయ పరిస్థితుల నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులను సాఫీగా అనుమతిస్తే ఏర్పడే ప్రమాదకర స్థితి గురించి సమగ్ర అంచనా వేయడానికి భారతదేశం, దక్షిణ కొరియా, తైవాన్, ఇటలీ కూడా చైనా ప్రయాణికుల కోసం పరీక్ష అవసరాలను ప్రకటించాయి. జర్మనీ ఆరోగ్య అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు, కానీ ఇలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదు. చైనాలో ఈ వ్యాప్తిలో మరింత ప్రమాదకరమైన వేరియంట్ అభివృద్ధి చెందినట్లు మాకు ఎటువంటి సూచన లేదు. ఇది వైరస్ వేరియంట్ ప్రాంతాన్ని ప్రకటించడానికి కారణం కావచ్చు. ఇది సంబంధిత ప్రయాణ పరిమితులను తీసుకువస్తుందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి సెబాస్టియన్ గుల్డే చెప్పారు.

### 35 వర్సిటీలపై 'నిషేధ' ప్రభావం

మహిళలను ఉన్నత విద్య నుంచి నిషేధించిన తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లోని 35 విశ్వవిద్యాలయాలపై ప్రభావం పడే అవకాశాలున్నాయి. అంతేగాక ఆ యూనివర్శిటీలు మూతపడినా ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి లేదు. ప్రస్తుతం, 35 విశ్వవిద్యాలయాలు పెద్ద ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. యాజమాన్యాలు ఆయా యూనివర్శిటీల అవసరాలు తీర్చడంలో విఫలమవుతున్నాయి. ఈ ఉత్తర్వు ఇలాగే కొనసాగితే మూసి వేయాల్సి వస్తుందని అజీజుల్లా అమీర్ అన్నారు.

### హోటల్ క్యాసినోలో అగ్నిప్రమాదం

థాయ్‌లాండ్ సరిహద్దులోని కాంబోడియాన్ హోటల్ క్యాసినోలో జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం 10 మంది సజీవదహనమయ్యారని పోలీసులు గురువారం తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 11:30 గంటలకు పోయిపేట్‌లోని గ్రాండ్ డైమండ్ సిటీ హోటల్ క్యాసినోలో మంటలు చెలరేగాయి. క్యాసినోలో దాదాపు 400 మంది వ్యక్తులు పనిచేస్తున్నారని తాత్కాలిక పోలీసు నివేదిక పేర్కొంది.



శాంటా క్రజ్ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్న బొలీవియాలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఫెర్నాండో కమాచోను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫలితంగా దేశంలో సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేత అరెస్టు వార్త తెలిసినంతనే జనాలు రోడ్లపైకి వచ్చేశారు. శాంటా క్రజ్‌లోని రోడ్లను ప్రాంతాలతో కలిపే హైవేను అడ్డుకున్నారు.

వాణిజ్యం

### భారత్‌తో రష్యా వాణిజ్యంలో రూపాయి మారకం

ద్వైపాక్షిక అంతర్జాతీయ వాణిజ్యాన్ని రూపాయిలో పరిష్కరించుకునే ప్రక్రియను భారత్-రష్యాలు ప్రారంభించాయి. కొన్ని లావాదేవీలు జరిగాయి. రష్యా, శ్రీలంకలతో రూపాయి మార్పిడిని సులభతరం చేయడానికి కనీసం డజనున్నర వోస్ట్రో ఖాతాలు ఇప్పటికే ఏర్పాటయ్యాయి.




సతమతం

### హిజబ్ లేకుండా మా తరుపున ఆడరు: ఇరాన్

ఇరాన్ చెస్ గ్రాండ్‌మాస్టర్ సారా ఖదేమల్‌షారీహ్ సోమవారం కజకిస్థాన్‌లో జరిగిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో హిజాబ్ లేకుండా కనిపించారు. ఆ తర్వాత ఆమె ఇరాన్‌కు ప్రాతినిధ్యం వహించడం లేదని ఆమె దేశ అధికారులు తెలిపారు. పోలీసు కస్టడీలో మరణించిన 22 ఏళ్ల మహ్సా అమిని మరణం తరువాత హిజబ్ ధారణకు వ్యతిరేకంగా ఇరాన్‌లో పెద్దయెత్తున ఉద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ దమనకాండ ఆగడం లేదు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'మహిళలపై యాసిడ్ దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి. అలాంటి వారికి విచక్షణ లేకుండా మరణశిక్ష విధించాలి. చట్టపరమైన మోసాలను ఎలా పరిష్కరిస్తారో, భావోద్వేగ మోసాలపై కూడా అలాగే ప్రవర్తించాలి.

- కంగనా రనౌత్, నటి





**12** దిల్‌రాజు నిర్మిస్తున్న 'వారిసు' సినిమా తెలుగులో 'వారసుడు' పేరుతో జనవరి 12న థియేటర్లలో సందడి చేయనుంది.



## సినీ పరిశ్రమలో నేను పెద్దను కాను' : చిరు

మెగాస్టార్ చిరంజీవి చిత్రపురి కాలనీలో నూతన గృహ సముదాయాన్ని గురువారం ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటిపత్రాలు, తాళాలను అందజేశాడు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశాడు. సినీ పరిశ్రమలో తను పెద్దను కానని, కొందరు చిన్న వాళ్ళగా చెప్పుకుంటూ, నన్ను పెద్ద వాడ్ని చేస్తున్నారని వెల్లడించాడు. కార్మికులకు అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా వాళ్లకు తోడుగా ఉంటానని చెప్పాడు. ఇలా సినీ కార్మికులకు గృహ సదుపాయం ఇండియాలో ఎక్కడా లేదని, ప్రభాకర్ దూరదృష్టి వల్లే కార్మికుల సొంతింటి కల సాకారం అయిందని కొనియాడాడు. సినిమాల విషయానికొస్తే చిరు ఆశలన్నీ వాల్తేరు వీరయ్య పైనే ఉన్నాయి. కొల్లి బాబీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న రిలీజ్ కానుంది.



## సీనియర్ నటుడు వల్లభనేని జనార్ధన్ కన్నుమూత

టాలీవుడ్‌ను వరుస విషాదాలు వెంటబడుతున్నాయి. సత్యనారాయణ రావు, చలపతిరావు మరణ వార్తలు మరువకముందే మరో నటుడు అనంత లోకాలకు వెళ్లిపోయాడు. ప్రముఖ నటుడు, దర్శకుడు వల్లభనేని జనార్ధన్ మరణించాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తాజాగా అపోలో ఆస్పత్రిలో చేరాడు. కాగా చికిత్స పొందుతూనే జనార్ధన్ తుది శ్వాస విడిచాడు. ఆయన మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. వలభనేని ఇప్పటి వరకు దాదాపు 120 సినిమాల్లో నటించాడు. ఏలూరులోని పోతునూరి గ్రామంలో జన్మించాడు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టీ20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## 'టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' రేసులో సూర్యకుమార్ యాదవ్

ఈ ఏడాది టీ20 క్రికెట్‌లో అద్భుత ఫామ్ కొనసాగించిన ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పురస్కారంతో గౌరవించనుంది. తాజాగా మెన్స్ 2022 టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు నామినేట్ ఆటగాళ్ల జాబితాను గురువారం ప్రకటించింది. ఈ అవార్డు రేసులో సూర్యకుమార్ యాదవ్ కూడా చోటు సంపాదించాడు. ఇంగ్లండ్ యువ ఆల్‌రౌండర్ సామ్ కరన్, పాకిస్థాన్ ఓపెనర్ మొహమ్మద్ రిజ్వాన్, జింబాబ్వే ఆల్‌రౌండర్ సికిందర్ రజా ఈ అవార్డు కోసం పోటీపడుతున్నారు.

### రేపటి మ్యాచ్‌లు

న్యూజిలాండ్ x పాకిస్థాన్
(టెస్ట్ మ్యాచ్ - ఉ.10.30 నుంచి)

## మెల్‌బోర్న్ వేదికగా భారత్, పాక్ టెస్ట్ సిరీస్?



చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగి చాలా ఏళ్లు అవుతోంది. ఇండియా, పాక్ చివరిసారిగా 2013లో పరిమిత ఓవర్ల (2 టీ20లు, 3 వన్డేలు) ద్వైపాక్షిక సిరీస్‌లో తలపడ్డాయి. ఇరుదేశాలు చివరిసారిగా 2007లో టెస్టు సిరీస్ ఆడాయి. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ తీరు నచ్చక భారత ప్రభుత్వం ఆ దేశంతో క్రికెట్ ఆడొద్దని నిర్ణయించింది. దీంతో చాలా ఏళ్లుగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు నిలిచిపోగా వరల్డ్ కప్, ఆసియాకప్ లాంటి టోర్నీల్లోనే భారత్, పాక్ తలపడుతున్నాయి. ద్వైపాక్షిక సిరీస్ నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ సుముఖంగానే ఉన్నప్పటికీ బీసీసీఐ సుముఖంగా లేదు. చివరిగా 2022 అక్టోబర్‌లో మెల్‌బోర్న్ వేదికగా టీ20 వరల్డ్‌కప్‌లో దాయాదుల మధ్య మ్యాచ్ వీక్షించడానికి 90 వేల మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. ఆ మ్యాచ్‌ను భారత అభిమానులే కాదు, మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) కూడా మర్చిపోవడం లేదు.

ఆ కోలాహలం చూశాక భారత్, పాక్ మధ్య టెస్ట్ సిరీస్ తాము నిర్వహిస్తామని మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ చెబుతోంది. వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 2023లో మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా, పాకిస్థాన్ మధ్య బాక్సింగ్ డే టెస్ట్ జరగనుంది. భారత్, పాక్ మ్యాచ్‌కు హాజరైనట్టుగానే ఈ మ్యాచ్‌ను చూసేందుకు కూడా భారీఎత్తున ప్రేక్షకులు వస్తారని ఎంసీసీ సీఈవో స్టువర్ట్ ఫాక్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, పాక్ మధ్య టెస్ట్ సిరీస్ నిర్వహించే అంశాన్ని తాము క్రికెట్ ఆస్ట్రేలియా దృష్టికి తీసుకెళ్లామన్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ ప్రతిపాదనను ఐసీసీ ముందు ఉంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంసీసీ ప్రతిపాదనకు పాక్ కచ్చితం అంగీకరించే అవకాశం ఉంది. మరి భారత్ ఏమంటుందో చూడాలి.

కందుకూరు దుర్ఘటనలో మరణించిన వారంతా చరిత్రలో వీరులుగా మిగిలిపోతారు. రాష్ట్రాన్ని ప్రజల్ని కాపాడే పోరాటంలో వారు అశువులు బాసారు. కాబట్టే వీరులు అంటున్నాం.

- అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు






# ఇదేం ఖర్మ భవన నిర్మాణ కార్మికులకు: అచ్చెన్న

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని ఎన్నడూ లేని విధంగా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకువచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి కార్మికులందరూ మాకు ఇదేమి ఖర్మ అనుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. భవన్ నిర్మాణ కార్మికుల సమస్యలపై ఏమాత్రం స్పందించని ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం అంతా తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులందరినీ ఏకం చేసి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమంలో ముందు నిలబడి టియన్‌టియుసి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ఇదేం ఖర్మ భవన నిర్మాణ కార్మికులకు అనే కార్యక్రమము చేపట్టాలని ఆయన సూచించారు.





## వైసీపీ నేతలకు మానవత్వం ఉందా? పంచుమర్తి

కందుకూరు దుర్ఘటనలో 8 మంది చనిపోతే, సానుభూతి తెలపాల్సింది పోయి విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలకు మానవత్వం ఉందా? అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆర్ కిరణ్ కుమార్‌రెడ్డిల తోపాటు ప్రస్తుత సిఎం జగన్‌మోహన్ రెడ్డి సైతం కందుకూరులో అదే ప్రదేశంలో సభలు నిర్వహించిన విషయాన్ని మరచిపోవద్దు అని అమె అన్నారు. పోలీసుల పర్యవేక్షణ, సహకారం లేనందువల్లే కందుకూరులో ఈ విధమైన విషాద ఘటన చోటు చేసుకున్నదని ఆమె ఆరోపించారు. వైఎస్ కుటుంబం నిర్వహించిన సభల్లో పలుమార్లు అపశృతులు చోటుచేసుకుని ఎంతోమంది మరణించారని ఆమె పేర్కొన్నారు. అయా సందర్భాలలో ఏవిధమైనా ప్రచారం కోసం వారి ప్రాణాలు తీశారో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విషాదాలను రాజకీయకంగా చిత్రీకరించి లబ్ధిపొందడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య ఆమె విమర్శించారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబలను, తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్ని విధాల అదుకుంటామని భరోసా ఇచ్చారని ఆమె వివరించారు. టీడిపి శ్రేణులన్నీ వారి కుటుంబాలకు అండగా నిలుస్తాయని ఆమె హామి ఇచ్చారు.

## సంక్షిప్తం

### హితవు

వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి చినరాజప్ప హితవు పలికారు. టీడిపి కార్యకర్తల మృతిని వైసీపీ రాజకీయం చేస్తోందన్నారు.

### చింపివేత

కావలి టీచర్స్ కాలనీలో టీడీపీ ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేసారు. ప్రజాస్పందన సహించలేక అధికారపార్టీ నేతలే ఫ్లెక్సీలు చించివేశారని టీడీపీ శ్రేణుల ఆరోపణ

### త్యాగాలు

తెలుగుదేశం కార్యకర్తల త్యాగాలు మరువలేనివని టీడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన చెప్పారు.

### అర్హతలేదు

వెన్నుపోటు కూటితో పుట్టిన పార్టీ వైసిపి అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆరోపించారు. తండ్రి వైఎస్ఆర్ శవాన్ని అడ్డం పెట్టుకొని సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన జగన్‌కు టిడిపిని విమర్శించే అర్హత లేదన్నారు. ప్రమాదం జరిగి 8 మంది చనిపోతే, సంతాపం ప్రకటించని మానవత్వం లేని వ్యక్తి జగన్ అని ఆయన విమర్శించారు.



LISTEN

కందుకూరులో ఘటనలో మరణించిన టిడిపి కార్యకర్తల ఆత్మశాంతి కోసం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారికి నివాళులు అర్పించిన పాణ్యం ఇన్‌ఛార్జి చరితారెడ్డి

సాయం

## ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో సాయం: కోమటి



కందుకూరు ప్రమాద బాధితులకు ప్రతి కుటుంబానికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఎన్ఆర్ఐ టిడిపి యుఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం ప్రకటించారు. కుటుంబానికి రూ.లక్ష చొప్పున 8 కుటుంబాలకు రూ.8 లక్షల ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు. తెలుగు దేశం అనేది కేవలం రాజకీయ పార్టీ కాదు ఇది మన అందరి కుటుంబమని చెప్పారు.

చేరిక

## టిడిపిలో వైసిపి నాయకులు చేరిక

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని రాజమహేంద్రవరంలో గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, గన్ని కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కాశి నవీన్, మజ్జి పద్మ తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు మోతా చిన్నిబాబు, అత్తిలి రామకృష్ణ, రమణ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# పార్టీ వెన్నంటే వుంటుంది

## మృతుల కుటుంబాలకు చంద్రబాబు భరోసా



కందుకూరు దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలను గురువారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరామర్శించారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది ఇళ్ళకూ చంద్రబాబు స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబాలకు టిడిపి అండగా వుంటుందని, పిల్లల చదువు బాధ్యతను సైతం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పార్టీ స్వీకరిస్తుంది అని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. ఆయా కుటుంబాలకు ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి ఆదుకోవాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కందుకూరులో గురువారం ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలన్నింటిని చంద్రబాబు రద్దు చేసుకున్నారు.

















# టిడిపి సైనికులకు అశ్రునివాళి

## దుర్ఘటనపై పిచ్చి ప్రేలాపనలు: అచ్చెన్నాయుడు

కందుకూరు దుర్ఘటనపై మాట్లాడే పిచ్చికుక్కలను పట్టించుకోవాల్సిన పనిలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రధానమంత్రి సహా, దేశమంతా విచారం వ్యక్తంచేసిన ఘటనపై ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. మృతి చెందిన నివాళులు అర్పించేందుకు పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దుర్మార్గ ప్రభుత్వపాలన నుంచి చంద్రబాబునాయుడే తమను రక్షిస్తాడన్న నమ్మకం ప్రజల్లోఉందని ఆయన పేర్కొన్నారు. దుర్మార్గుల కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడటంకోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఒక యజ్ఞంలా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లడం, వారి సాధకబాధకాలు, యోగక్షేమాలు తెలుసుకోవడం టీడీపీకి కొత్తకాదని ఆయన అన్నారు. ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం చేస్తున్నదారుణాలు, పెడుతున్న బాధలతో ప్రజలు రగిలిపోతున్నారని, ప్రజలు తమకష్టాలు చెప్పుకోవడానికి వారికి టీడీపీ నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఒకవేదిక దొరికిందని అన్నారు.

## మనసును కలచివేసింది: ఎమ్మెల్యే బాలకృష్ణ



నెల్లూరు జిల్లా కందుకూరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన బహిరంగ సభలో 8 మంది మృతి చెందడం తమ మనసును తీవ్రంగా కలచివేసిందని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. పార్టీ జెండా మోసే కార్యకర్తల పాడేను మోయాల్సి రావడం అత్యంత బాధాకరమని బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది మంది కార్యకర్తల మరణవార్త 80 లక్షల కార్యకర్తల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిందన్నారు. మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యకర్తల మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




జగ్గంపేట నియోజకవర్గంలో



బాపట్ల నియోజకవర్గంలో



తంబళ్లపల్లె నియోజకవర్గంలో



మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యలయంలో



గుంతకల్లులో



జమ్మలమడుగు నియోజకవర్గంలో



గన్నవరం నియోజకవర్గంలో



కడప నియోజకవర్గంలో




కోడుమూరు నియోజకవర్గంలో



సత్తెనపల్లి నియోజకవర్గంలో

# కిక్కిరిసిన కావలి

## వైసిపిపై నిప్పులు చెరిగిన చంద్రబాబు



'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు గురువారం రాత్రి కావలిలో అపూర్వ స్వాగతం లభించింది. నిర్ణీత సమయానికి బాగా ఆలస్యం అయినప్పటికీ కావలి పట్టణమంతా జనసమూహంతో కిక్కిరిసిపోయింది. కందుకూరు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం కావలి సభలో చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కావలి సభలో చంద్రబాబు వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్కడి స్థానిక వైసీపీ శాసనసభ్యుడిపై నిప్పులు చెరిగారు. కందుకూరు దుర్ఘటన లో తన ఆత్మబంధువులను కోల్పోయిన బాధ తనను ఎంతగానో కలచివేస్తుందని చంద్రబాబు చెప్పారు. అయితే రాష్ట్ర, భావితరాల భవిష్యత్ కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా వున్నదని కర్తవ్య బోధ చేసేందుకు తాను బాధాకర పరిస్థితుల్లోనూ మీ వద్దకు వచ్చానని కావలి ప్రజలనుద్దేశించి చెప్పారు. మూడు రాజధానులు వద్దు, ఒకే రాజధాని కావాలి, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే వరకూ పోరాడుదాం అంటూ ప్రజలను ఉత్సాహ పరుస్తూ వారిచేత నినదింప చేశారు. చంద్రబాబు ప్రసంగం ముగిసిన అనంతరం చిన్న పిల్లలు వాహనంపైకెక్కి చంద్రబాబు రావాలి, సైకిల్ గుర్తుకు ఓటేయాలని అని మైకులో విజ్ఞప్తి చేయటం అందర్నీ ఆకట్టుకుంది.









